# IMMANUEL BIBLE COLLEGE

## CHRISTIANPET NIDUBROLU

# ఈ క్రింద ఇవ్వబడిన బైబిల్ పుస్తకాల యొక్క క్లుప్త సారాంశాలు మరియు ధ్యానించదగిన అంశాలు

Brief Summaries and Points to Ponder of the Bible Books Listed Below – by Rev. David Koenig

**ఓబద్యా (Obadiah)** – తన ప్రజలను హింసించినందులకు వారి శత్రువైన ఎదోముకు దేవుడు తీర్పు తీర్చుట.

**యోనా (Jonah)** – దేవుడు యూదులకు మాత్రమే కాకుండా అన్యులకు కూడా ప్రభువు.

**యోవేలు (Joel)** – మిడుతలు మరియు కరువు దాడి చేసిన నేపథ్యంలో యూదా దేశం పశ్చాతాపపడి దేవునికి మొర్రపెట్టుట. అంత్య దినాన దేవుడు తన ప్రజలను కాపాడు రీతిలో దేవుడు యూదాను కాపాడుట.

**ఆమోసు (Amos)** – ముఖ్యంగా యూదా మరియు ఇశ్రాయేలు దేశాలతో కలిపి ఆరు దేశాల మీద దేవుని ఉగ్రత వచ్చుట. దేవుని కట్టడాలు త్రోసివేసి పేదలను మరచి లోకరీతిగా మారిపోవుటయే కాకుండా వేషధారణతో కూడిన తప్పుడు ఆరాధనను కొనసాగించుట బట్టి తీర్పు.

**హోషేయ (Hosea)** – ఇశ్రాయేలు దేవుని నిబంధన సంబంధం ఉల్లంఘించుట కాని దేవుని ప్రేమ గాయపడినవారిని స్వస్థపరచును.

**యెషయా (Isaiah)** – యెషయ పశ్చాత్తాపం లేనివారిమీద దైవ తీర్పు ప్రకటించుచునే పాతనిబంధన ప్రవక్తలందరికంటే గొప్పగా సువార్తను తన పుస్తకంలో ప్రదర్శించాడు.

**మీకా (Micah)** – ఇశ్రాయేలు దేశం మాదిరిగానే యూదాను గురించి ముఖ్యంగా యెరూషలేము కూడా పాపం చేసి తమ మీదికి తీర్పును తామే తెచ్చుకుంటున్నారని ప్రవచించాడు. మెస్సీయా రాజ్య ప్రకటనతోను రానైయున్న మెస్సీయా రాకడను గూర్చి ప్రవచించి విశ్వాసులను ఓదార్చాడు.

నహూము (Nahum) – నినెవె తన పాపమును బట్టి శిక్షించబడుతుందని దేవుడు యూదాకు వాగ్దానం చేశాడు.

**జెఫన్యా (Zephaniah)** – యెహోవా మహా దినము సమీపంగా ఉందని ఆయన ఉగ్రత దినము అతి శీఘ్రముగా వచ్చుచున్నదని ప్రకటించాడు.

**యిర్మీయా (Jeremiah)** – యూదా మరియు తొమ్మిది ఇతర దేశాల మీదకు తప్పక తీర్పు వచ్చునని ప్రకటించాడు. యూదాలో అవశేషంగా ఉన్నవారికి మెస్సీయాను గురించిన వాగ్దానాన్ని ప్రవచించాడు.

**హబక్కూకు (Habakkuk)** – కల్దీయుల ద్వారా దేవుని తీర్పు యూదా మీదకు రానున్నదని చివరకు దేవుని ప్రజల శత్రువులు శిక్షించబడతారని ప్రకటించి వారిని ఓదార్చాడు.

**విలాప వాక్యములు (Lamentation)** – యెరూషలేము యొక్క నాశనాన్ని గురించి యిర్మియా ప్రకటించి దేవుని ప్రజలలో పశ్చాత్తాపం కలుగుట కొరకు మరియు దేవుని వారిని పునరుద్ధరించుట కొరకు యిర్మియా కన్నీటితో ప్రార్థనలు చేశాడు.

**యెహెజ్కేలు (Ezekiel)** – ఇతడు భౌతికవాదానికి వ్యతిరేకంగా బబులోను చెరలో ఉన్నవారిని హెచ్చరించాడు. మరియు మెస్సీయ ద్వారా వారికి తుది విమోచన రాబోవుచున్నదని హామీ ఇస్తూ అందుకొరకు వారిని నిజంగా పశ్చాత్తాపాన్ని కలిగి ఉండమని చెప్పాడు.

**దానియేలు (Daniel)** – దేవుడు తన ప్రజలను ఏ విధంగానైనా వారిని రక్షించి ఒడార్చువాడని దానియేలు దేవుని ప్రజలకు నిర్దేశించాడు.

**జెకర్యా (Zechariah)** – శ్రమల తరవాత దేవుని ప్రజలకు రాబోవుచున్న మహిమను గురించి మరియు మేస్సియను గురించి జెకర్యా తన గ్రంధంలో చిత్రీకరించాడు.

**హగ్గయి (Haggai)** – హగ్గయి తన గ్రంధంలో ఆలయం పునర్నిర్మాణం గురించి ప్రజలను ప్రోత్సహించాడు.

**ఎస్తేరు (Esther)** – దేవుడు చెరలో ఉన్న తన ప్రజలను శ్రమ పెట్టుచున్న శత్రువులను శిక్షించి తద్వారా తన ప్రజలను రక్షించువాడని ఎస్తేరు గ్రంధంలో వ్రాయబడినది.

**ఎజ్రా (Ezra)** – ఏ ప్రజలలోనుండి మెస్సియ రాబోవుచున్నాడో దేవుడు ఆ ప్రజలను విమోచించు వాడని ఎజ్రా తన గ్రంధంలో వ్రాశాడు. వ్రాయబడిన విధంగానే దేవుడు బబులోను చెరలో ఉన్న తన ప్రజలను విమోచించి వాగ్దాన భూమిలో వారిని తిరిగి పునరుద్ధరించాడు.

**నెహెమ్యా (Nehemiah)** – ఇతడు పడిపోయిన యెరూషాలెం యొక్క ప్రాకారాలను తిరిగి నిర్మించడానికి మరియు పడిపోయిన తన ప్రజలను తిరిగి కట్టడానికి గవర్నర్ హోదాలో ఎరూషలేమునకు తిరిగి వచ్చాడు.

**మలాకీ (Malachi)** – యాజకులను మరియు ప్రజలను పశ్చాత్తాపపడమని మలాకీ పిలుపును ఇచ్చాడు మరియు అద్భుతమైన మెస్సియ ప్రవచనాలను తన గ్రంధంలో అందించాడు.

పెద్ద ప్రవక్తలు మరియు చిన్న ప్రవక్తల గ్రంధాలను ధ్యానించుట ద్వారా వాటి యొక్క బోధన ప్రయోజనాలకు అనుకూలంగా ఈ గ్రంధాలను ఒక క్రమంలో పరిశుద్ధ గ్రంధంలో అమర్చడం జరిగింది. పాతనిబంధన చరిత్ర కాల వ్యవధులు ఏవనగా : పితరుల కాలం, మోషే మరియు యెహోషువా కాలం, న్యాయాధిపతుల కాలం ఏక రాజ్య కాలం, విభాగింపబడిన రాజ్య కాలం, చెర కాలం మరియు చెర నుండి తిరిగి వచ్చిన కాలం. మనం ధ్యానించిన పై గ్రంధాలు చివరి మూడు పాతనిబంధన చరిత్ర కాలాలకు సంబంధించినవి. చివరి పుస్తకం మలాకీ గ్రంధం ముగిసిన తరువాత క్రొత్తనిబంధన కాలం ప్రారంభమగువరకు అనగా దాదాపు 400 సంవత్సరాలు ఎటువంటి ప్రవక్తల గ్రంధాలు మనకు అందించబడలేదు.

గమనిచండి, ఈ పుస్తకాలు అంతటా కూడా మేస్సియ్యాను గురించి మరియు ఆయన రాజ్యాన్ని గురించిన ప్రవచనాలు మన కొరకు ఇవ్వబడినవి. ఇంకా ఈ గ్రంధాలలో ధర్మ శాస్త్రం మరియు సువార్త కూడా చక్కగా బోధించబడినది.






# పాత నిబంధన ప్రవక్తల పుస్తకాలు (Old Testament Prophetic Books - Rev. David Koenig)

| పేరు | నివసించిన రాజ్యం | ప్రవచనం చెప్పబడిన రాజ్యం | ప్రవచింపవడిన ఇతర దేశాలు | ప్రవచించిన సంవత్సరాలు | మెస్సియా ప్రవచనాలు |
|---|---|---|---|---|---|
| ఓబద్యా | యూదా | యూదా | ఏదోము | క్రీ.పూ 845 | వ 17-21 |
| యోనా | ఇశ్రాయేలు | ఇశ్రాయేలు | నినెవె | దాదాపు 800 | యోనా 3 దినాలు |
| యోవేలు | యూదా | యూదా | | 877-851 | 2:28-3:21 రాజ్యం |
| ఆమోసు | యూదా | ఇశ్రాయేలు/యూదా | దమస్కు, తూరు, గాజా, ఏదోము, మోయాబు, అమ్మోను | 760(800) | 9:11-15 |
| హోషేయా | ఇశ్రాయేలు | ఇశ్రాయేలు | | 760-725 | 1:10-2:11, 2:19-20, 3:5 |
| యెషయా | యూదా | యూదా/ఇశ్రాయేలు | బబులోను, మోయాబు, దమస్కు, ఐగుప్తు | 740-680 | 7:14, 9:6-7 53.... |
| మీకా | యూదా | యూదా(యెరూషలేము)సమరియా | | 735-690 | 4:1-6, 5:2 |
| నహూము | యూదా | యూదా | నినెవె (అష్షూరు) | 640 | 1:15 |
| జెఫన్యా | యూదా | యూదా | ఫిలిష్తీ, మోయాబు, అమ్మోను, ఇతియోపియా, అష్షూరు | 640-630 | 3:9-20 |
| యిర్మీయా | యూదా | యూదా | ఐగుప్తు, ఫిలిష్తీ, మోయాబు, అమ్మోను, ఏదోము, దమస్కు, కెదారు, ఏలాము , బబులోను | 626-585 | 23:5-6, 33:15 |
| హబక్కూకు | యూదా | యూదా | బబులోను | 628-622 | 1:12, 2:14 |
| విలాప | ఇశ్రాయేలు | యెరూషలేము | | 587+ | |
| యెహెజ్కేలు | బబులోను | చెరకాలం | అమ్మోను, మోయాబు, ఏదోము, ఫిలిష్తీ, తూరు, ఐగుప్తు, | 597-570 | 34:15, 36:25-30, 37:24-25 |
| దానియేలు | బబులోను | చెరకాలం | బబులోను, పర్షియా | 600-530 | 7:13-14, 9:24-27 |
| జెకర్యా | యూదా | యూదా | | 519-475 | 2:9-12, 3:8-10 |
| హగ్గయి | యూదా | యూదా | | 520 | 2:6-7, 20-23 |
| మలాకీ | యూదా | యూదా | | 435 | 3:1-4, 4:2 |

ఎస్తేరు క్రీ.పూ 485 - 465, ఎజ్రా 458, నెహెమ్యా 433+

IMMANUEL BIBLE COLLEGE
CHRISTIANPET NIDUBROLU